www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 2 VOLUME : 2 | సంచిక: 6 ISSUE : 6 | మంగళవారం, 26 మే, 2026 TUESDAY, MAY 26, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00



కృష్ణా జలాల వినియోగంలో సమన్వాయం 2



## ఘనంగా 'పద్మ' అవార్డులు

- ధర్మేంద్ర, రాజామ్‌కు పద్మ విభూషణ్
- ఆరుగురు తెలుగు ప్రముఖులకు 'పద్మశ్రీ'
- తెలంగాణ నుంచి నలుగురికి ప్రదానం
- రాష్ట్రపతిభవన్‌లో వైభవంగా కార్యక్రమం

2 లో..

# మళ్లీ భారీగా పెట్రో బాదుడు!

## లీటరు పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు

- 2 వారాల్లోపే నాలుగోసారి పెంచిన వైనం
- మొత్తంగా లీటరుకు రూ.7.50 పెరుగుదల
- అంతర్జాతీయంగా ముడిచమురు ధర తగ్గిన రోజే దేశంలో భారీగా పెంపు!
- ధరలు పెంచే మనిషి మళ్లీ బాదారు: రాహుల్
- సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ సర్కారు పెట్రోల్ చల్లుతోంది: ఖర్గే

**న్యూఢిల్లీ, మే 25:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. ఈసారి చమురు సంస్థలు భారీగా పెంచేశాయి. సోమవారం లీటరు పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 చొప్పున బాదేశాయి. రెండు వారాల్లోపే నాలుగోసారి ధరలు పెంచాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరిందని, 60 రోజులు హోర్ముజ్‌ను తెరుస్తారన్న వార్తల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధర దాదాపు 5 శాతం పడిపోయింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర సోమవారం ఒక దశలో 95.41 డాలర్లకు తగ్గగా.. దేశంలోని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రో ధరలను భారీగా పెంచడం గమనార్హం. తాజా పెంపుతో పెట్రో ధరలు గరిష్ఠ స్థాయికి చేరాయి. రెండున్నరేళ్ల పాటు దేశంలో పెట్రో ధరలను పెంచలేదు. చివరిసారిగా 2024లో సార్వత్రిక ఎన్నికల ముందు పెట్రో ధరలు లీటరుకు రూ.2 చొప్పున తగ్గించారు. కాగా, ఈ నెల 15 నుంచి ఇప్పటి వరకు నాలుగుసార్లు ధరలు పెంచారు. తాజా పెంపుతో పెట్రో ధరలు మొత్తంగా లీటరుపై రూ.7.50 పెరిగినట్లయింది. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.102.12కు,




డీజిల్ రూ.95.20కు.. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74కు చేరాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి క్రూడాయిల్ ధరలు 50 శాతంపైగా పెరిగాయని.. అయినా ఆ భారం ప్రజలపై వేయలేదని చమురు సంస్థలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం ముప్పును తప్పించేందుకు కేంద్ర ఆదేశాల మేరకే ధరలు పెంచలేదని అంటున్నాయి. తాజాగా అంతర్జాతీయంగా చమురు ధర కేవలం 5 శాతమే తగ్గిందని చెబుతున్నాయి. ప్రతిపక్షాలు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. కీలకమైన రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసేవరకు ఆగి, మిగతా 2లో..



# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

- బీజేపీపై కేటీఆర్, హరీష్‌రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు మాట్లాడం లేదు?
- ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు?
- జగిత్యాల జిల్లా కేంద్రంలో పెట్రోల్, డీజిల్ ధర పెంపుపై నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి

**జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-మే 25:** కేంద్ర ప్రభుత్వంపెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనె తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ మిగతా 2లో..



# త్వరలో మహిళా సూపర్‌బజార్లు

- డీమార్ట్‌కు పోటీగా పట్టణాల్లో ఏర్పాటు
- కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తాం
- కోటి మంది చెల్లెళ్లకు చీర పెట్టబోతున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- 8 వేల స్త్రీశక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 25:** డీమార్ట్, బిగ్ బజార్ లాంటి హైపర్ మార్కెట్లకు పోటీగా కార్పొరేట్ తరహాలో మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళా స్వశక్తి సంఘాలకు పిలుపునిచ్చారు. అందుకు కావాల్సిన అన్ని రకాలా సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. పట్టణాల్లో సూపర్‌బజార్ల ఏర్పాటుకు తక్కువ ధరకు స్థలాలను లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నాణ్యమైన వస్తువులు ప్రజలకు అందాలి, రైతుల ఉత్పత్తులకు మార్కెట్ దొరకాలి, మహిళా సంఘాలకు ఆదాయం రావాలి అనే లక్ష్యంతో మిగతా 2లో..

# కేంద్రం గింజ కూడా కొనట్లే

- పంట ఉత్పత్తుల కొనుగోళ్లపై కేంద్రాన్ని ప్రశ్నించాలి
- బెంగాల్ ఎన్నికల వల్లే హమాలీల కొరత ఏర్పడింది
- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొంటాం
- వామపక్ష నేతలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- 40 లక్షల టన్నులపైగా ధాన్యం రోడ్లపైనే ఉంది
- వర్షాలు పడితే పంట దెబ్బతినే ప్రమాదం: సీపీఎం
- సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రేవంత్



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 25:** వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిన కేంద్రం.. ఒక్క గింజనూ కొనడం లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పండిన పంటలో 30శాతమైనా సేకరించడం లేదని, పంట ఉత్పత్తుల కొనుగోలుపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సచివాలయంలో సోమవారం పలువురు వామపక్ష నేతలు సీఎంతో సమావేశమై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీఇచ్చారు. బెంగాల్ ఎన్నికల వల్ల హ మాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. ఎండల వల్ల మధ్యాహ్న సమయంలో పనులు జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నామని చెప్పారు. రూ.500బోనస్ ఇచ్చి సన్న వడ్లు కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని, నష్టం వస్తుందని తెలిసినా తాము మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మిగతా 2లో..



# పెట్రో ధరల భారాన్ని తగ్గించండి

- వెంటనే వ్యాట్ తగ్గించడమే పరిష్కారం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే25:** కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన నేపథ్యంలో చోద్యం చూడటం మానేసి, వెంటనే రాష్ట్ర వ్యాట్ తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలని మాజీ మంత్రి, బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఓ లేఖ రాశారు. 'పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి, రాష్ట్ర పన్నులు తగ్గించాలి'అని నాడు పీసీసీ హోదాలో ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, నేడు అధికారంలో ఉండి ఎందుకు వ్యాట్ తగ్గించడం లేదని లేదని నిలదీశారు. ప్రతిపక్షాలపై అడ్డగోలుగా మాటలు దంచుడు కాదు.. దమ్ముంటే మిగతా 2లో..

# బీఆర్ఎస్ వచ్చాక 24గంటలు తాగునీరిస్తాం

- ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం
- నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటైనా కట్టారా
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- 'సర్' ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందే
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేత కేటీఆర్




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే25:** బీఆరఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆరఎస్ జనరల్ బాడీ విటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లె ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హావి ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆరఎస్ శ్రేణులు మిగతా 2లో..




# మెట్రోకు భారీ ఊరట

- పాత అప్పులకు ఐఆర్ఎఫ్‌సి ద్వారా రూ.13,600 కోట్లు అప్పు ఇచ్చిన రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్
- ఇరవై సంవత్సరాల పాటు త్రైమాసిక చెల్లింపులు
- ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం, ఎల్అండ్‌టీ సంతకాలు
- ఆ నిధులతో ఎల్అండ్‌టీ తెచ్చిన అప్పులు తీరుస్తారు
- 2-3 రోజుల్లో ఎల్అండ్‌టీకి రూ.1,400 కోట్ల చెల్లింపు
- జూన్ 1 నుంచి పూర్తిస్థాయి ప్రభుత్వ సంస్థగా మెట్రో

**హైదరాబాద్, మే 25:** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రూ.13,600 కోట్ల భారీ నిర్వహణ మూలధన మార్పిడి (వర్కింగ్ క్యాపిటల్ రీఫైనాన్సింగ్) రుణాన్ని దక్కించుకుంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ఈ రుణాన్ని మంజూరు చేయనుంది. ఢిల్లీలో సోమవారం జరిగిన ఒక ఉన్నత స్థాయి కార్యక్రమంలో ఎల్ అండ్ టీ మెట్రో రైల్, హెచ్ఎంఆర్ఎల్‌ల మధ్య ఈ చరిత్రాత్మక రుణ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీఎండీ మనోజ్ కుమార్ దుబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టుపై ఉన్న నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు, వర్కింగ్ కాపిటల్ తదితర అధిక వడ్డీ రుణాలను తీర్చేందుకు ఈ నిధులను వినియోగిస్తారు. పాత రుణదాతలకు మిగతా 2లో..

సంపుటి: 2 సంచిక: 6 వార్త వేదిక సూర్య మంగళవారం, 26 మే, 2026

## మెట్రోకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధమైన ఎగ్జిట్ కల్పిస్తూ తక్కువ వ్యయంతో కూడిన దీర్ఘకాలిక ఫైనాన్సింగ్‌తో దీనిని భర్తీ చేస్తారు. రుణాన్ని 20 సంవత్సరాల సుదీర్ఘ కాలపరిమితితో, త్రైమాసిక చెల్లింపుల విధానంలో తిరిగి చెల్లించే విధంగా రూపొందించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి నిర్బంధ చెల్లింపు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీతో పాటు ఆర్‌బీఐ మద్దతుతో కూడిన 'డైరెక్ట్ డెబిట్ మాండేట్' వంటి బలమైన రక్షణ వ్యవస్థలు ఈ లావాదేవీకి అండగా నిలిచాయి.

### ప్రభుత్వ యాజమాన్య ఆస్తిగా మెట్రో: సీఎస్

మెట్రో ఇక పూర్తి ప్రభుత్వ యాజమాన్య ఆస్తిగా మారిందని సీఎస్ కె.రామకృష్ణారావు తెలిపారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైల్‌లోని 100 శాతం వాటాను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌ఎంఎల్) ద్వారా తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అనంతరం ఈ రీఫైనాన్సింగ్ ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. దీంతో హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఇకపై పూర్తిస్థాయి ప్రభుత్వ యాజమాన్యంలోని వ్యూహాత్మక ప్రజా రవాణా ఆస్తిగా మారిందన్నారు. హైదరాబాద్‌లో సుస్థిరమైన, పర్యావరణహిత ప్రజా రవాణా వ్యవస్థను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ భారీ రీఫైనాన్సింగ్‌తో మెట్రోపై ప్రస్తుత రుణ భారం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఇది భవిష్యత్తులో మెట్రో విస్తరణ ప్రణాళికలకు, కొత్త కారిడార్ల నిర్మాణానికి బలమైన ఆర్థిక పునాదిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 69.2 కిలోమీటర్ల పొడవు, 3 కారిడార్లు, 57 స్టేషన్లతో నిర్మితమైన హైదరాబాద్ మెట్రో రైల్ మొదటిదశ దేశంలోనే ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంలో నిర్మించిన అతిపెద్ద మెట్రో ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచిందని గుర్తు చేశారు.

### 3 రోజుల్లో ఎల్‌అండ్‌టీకి చెల్లింపులు

అప్పుల ఒప్పందంపై సంతకాలతో ఎల్ అండ్ టీ మెట్రో కాస్తా ప్రభుత్వ మెట్రోగా మారింది. రూ.1400 కోట్ల ఈక్విటీ వాటాను ఎల్ అండ్ టీ ఖాతాలో రెండు, మూడు రోజుల్లో జమ చేస్తారు. నిజానికి మెట్రో నుంచి తప్పుకుంటానని ఎల్ అండ్ టీయే ప్రతిపాదించింది. ఏప్రిల్ 29న ఎల్‌అండ్‌టీ వాటాల విక్రయంపై సంతకాలు జరిగాయి. మెట్రో రైలు నిర్వహణకు ఎల్‌అండ్‌టీ ఇప్పటివరకు రూ.13,500 కోట్ల రుణం తీసుకుంది. ఎల్ అండ్ టీకి చెల్లించాల్సిన మొత్తం కలుపుకొని రూ.15,000 కోట్ల మొత్తాన్ని రీఫైనాన్సింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రూ.13,615 కోట్లను చెల్లించేందుకు ప్రాథమికంగా అంగీకరించిన కార్పొరేషన్ చివరకు రూ.13,600 కోట్లకు ఖరారు చేసింది. ఈ మొత్తాన్ని మూడు పార్టీల భాగస్వామ్యం ఉన్న ఎస్క్రో ఖాతాలో వేస్తారు. మెట్రో ఆస్తులన్నీ లెక్కజెప్పి ప్రభుత్వానికి అప్పజెప్పిన తర్వాత ఆ నిధులను ఎల్ అండ్ టీకి అప్పగిస్తారు. అది బాకీలన్నీ తీర్చుకుంటుంది. జూన్ 1 నుంచి హైదరాబాద్ లిమిటెడ్ (ఎంఆర్‌హెచ్‌ఎల్) బోర్డు ప్రభుత్వం తరఫున కార్యకలాపాలను నిర్వర్తిస్తుంది. మెట్రో రైల్ నిర్వహణ కార్యకలాపాలపై బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ప్రతి రెండు నెలలకోసారి సమావేశమయ్యే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎల్‌అండ్‌టీ ఉద్యోగుల సేవలను మరో ఏడాది పాటు వినియోగించుకుంటారు. ఎల్‌అండ్‌టీ ఎంఆర్‌హెచ్‌ఎల్ బోర్డులో ఎల్ అండ్ టీ పేరును తొలగిస్తారని అంటున్నారు. మెట్రో రెండో దశలో పార్ట్–ఏ, పార్ట్–బీ కింద 162.5 కిలోమీటర్లను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఇందులో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు చేపట్టనున్న 39.6 కిలోమీటర్లను రెండో దశ నుంచి తొలగించి మూడో దశలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రాన్ని కోరింది. దీంతో రెండో దశ ఏడు కారిడార్లు 122.9 కిలోమీటర్లకు పరిమితం కానుంది. కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే కారిడార్ పనులను వెంటనే ప్రారంభిస్తారు.

## కృష్ణా జలాల వినియోగంలో సమన్యాయం

- అంతర్‌రాష్ట్ర సమన్వయంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చలలో పూర్తి ప్రాధాన్యత
- రెండు రాష్ట్రాల త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు
- మంత్రి కెప్టెన్ ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే25:

నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా'కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిళ్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిళ్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు.

# కేంద్రం గింజ కూడా కొనట్లే

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టంచేశారు. కాగా, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బీఆర్‌ఎస్, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని, మూసీ నిర్వాసితులకు స్థానికంగానే ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం తెలిపారు. మూసీ ప్రాజెక్టు వల్ల యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. హైదరాబాద్ ప్రజలకు నాణ్యమైన జీవన సదుపాయాలు కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. కాగా, ప్రభుత్వవిద్యను ప్రక్షాళన చేస్తామని సీఎం స్పష్టంచేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఆరుట్ల స్కూల్‌ను ఒక సారి సందర్శించాలని సీపీఎం నాయకులకు సూచించారు. అంతకుముందు పలు అంశాలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలో ప్రతినిధుల బృందం సీఎంకు వినతి పత్రం అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం బృందం సీఎం దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం 40 లక్షల టన్నుల ధాన్యం రోడ్లపై ఉందని, వర్షాలు పడితే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ మేరకు సీఎం స్పందిస్తూ.. ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. కనీస వేతన సవరణలు అన్‌స్కిల్డ్ వర్కర్లకు మాత్రమే ఉపయోగపడేలా ఉన్నాయని, స్కిల్డ్, హైస్కిల్డ్ కార్మికులకు ఉపయోగం లేదని సీఎంకు వివరించగా.. పరిశీలించాలని అప్పటికప్పుడు అధికారులను ఆదేశించారని పేర్కొంది. ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారని, పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరగా.. నెలలోగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వివరించింది. సీపీఎం నాయకుడు సామినేని రామారావు హత్యపై సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పినట్లు వెల్లడించింది.

### త్వరలో మహిళా సూపర్ బజార్లు

సూపర్ బజార్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి సూపర్ బజార్లలో ప్రభుత్వం వాటాదారుగా ఉంటుందని, రైతుల పంటలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, నిత్యావసర సరుకులు ఇందులో అమ్ముతారని తెలిపారు. సోమవారం



సచివాలయం వేదికగా 8 వేల ఇందిరాగాంధీ స్త్రీశక్తి భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అదే వేదికపై చిలకపచ్చ రంగులో ఉన్న ఇందిరమ్మ చీరల నాలుగు కొత్త డిజైన్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఒకేసారి 8 వేల భవనాలకు శంకుస్థాపన చేయడం దేశంలోనే సంచలన నిర్ణయమని చెప్పారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు కల్పించడం ద్వారా వారి ఆర్థిక కార్యకలాపాలకు, శిక్షణకు, వ్యాపార ప్రణాళికలకు శాశ్వత వేదికను సిద్ధం చేస్తున్నామని అన్నారు. మహిళల ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వారి రుణం తీర్చుకొనే కార్యక్రమంలో భాగంగా పదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రకటించారు. సొంత చెల్లిని కూడా భారంగా భావించి, ఆస్తిలో వాటా అడుగుతారనే భయంతో ఇంట్లోంచి వెళ్లగొడుతున్న అన్నల్ని, శాపనార్థాలు పెడుతున్న చెల్లెళ్లను చూస్తున్నామని కేటీఆర్–కవితలను ఉద్దేశించి ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

తాము మాత్రం రాష్ట్రంలోని కోటిమంది ఆడబిడ్డలను సొంత చెల్లెళ్లలాగా భావించి చీర పెట్టే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. మహిళలను బస్సుల యజమానులుగా మార్చాలన్న ఆలోచనతో మహిళా సంఘాల ద్వారా 1000 బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ప్రణాళికను అమలు చేసినట్లు చెప్పారు.. జూన్ 5న పరేడ్ గ్రౌండ్‌లో 553 బస్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుందని, కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుందని, గ్రామం బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు రూ.60,472 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, వడ్డీ కింద ఇప్పటికే రూ.1,390 కోట్లను చెల్లించామని చెప్పారు. మహిళా సంఘాలు పెద్ద వ్యాపారాల్లోకి రావాలని సీఎం పిలుపునిచ్చారు. రైస్ మిల్లులు, మండల స్థాయి గోదాములు, లాజిస్టిక్ పార్కులు నిర్మించుకోవాలని కోరారు. అవసరమైన చోట 100 ఎకరాల వరకు భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, మిల్లింగ్‌లో మహిళా సంఘాల పాత్ర పెరగాలన్నారు. వాళ్లే వడ్లు కొని బియ్యం ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 1000మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళాసంఘాల ద్వారా ఏర్పాటు చేయిస్తున్నట్లు చెప్పారు. రిలయన్స్ తరహాలో పెట్రోల్ బంకుల వ్యాపారంలోనూ సంఘాలను భాగస్వాములు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో మహిళా సంఘాలతో సీఎం మాట్లాడారు. నారాయణపేట మహిళా సమాఖ్య సభ్యులు పెట్రోలు బంకు ద్వారా ఇప్పటివరకు రూ.27 లక్షలు సంపాదించామని చెప్పారు. దీంతో సీఎం వారిని అభినందించారు.

### నిర్మల్ సమాఖ్యకు అభినందన

బ్యాంకులకు వందకు వంద శాతం రుణాలు తిరిగి చెల్లించిన నిర్మల్ జిల్లా సమాఖ్య పరిధిలోని సంఘాలను ముఖ్యమంత్రి అభినందించారు. మెయిన్ రోడ్డులో వారికి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. పెద్ద వ్యాపారులు, పెద్ద సంస్థలు బ్యాంకుల నుంచి వేల కోట్ల అప్పులు తీసుకొని ఎగ్గొట్టి పారిపోతున్న తరుణంలో మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణ గుణపాఠం నేర్పుతోందని కొనియాడారు. మహిళలకు గతంలో ఇచ్చిన చీరలు నాణ్యతలేక పంట పొలాల్లో పిట్టలను తరిమేందుకు ఉపయోగించారనే విమర్శలు వచ్చాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. చిలుకపచ్చ రంగులో కొత్త డిజైన్ చీరలు ఇవ్వబోతున్నామని వెల్లడించారు.

# బీఆర్‌ఎస్ వచ్చాక 24గంటలు తాగునీరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచి నీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆరఎస్ అండగా ఉంటుందని హామి ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆరఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆరఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆరఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మికి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయ్యిందని.. ఒక్కరికైనా రూ.2500 వచ్చాయా అని అడిగారు. కోడలుకు రూ.2500 ఇస్తామన్నాడని.. అత్తకు 4వేల పెన్షన్ ఇస్తామని హామి ఇచ్చాడని తెలిపారు. ఇలా ప్రతి వర్గానికి శఠగోపం పెట్టారని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని కేటీఆర్ తెలిపారు. టీ హబ్ పేరిట డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నిజాం కట్టిన ఆస్పత్రులు తప్ప కాంగ్రెస్ ఒక్క ఆస్పత్రి కట్టలేదని అన్నారు. కేసీఆర్ హయాంలో నగరానికి నాలుగు వైపులా 4వేల పడకలతో టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కేసీఆర్ నిర్మాణం చేస్తే రేవంత్ రెడ్డి కత్తెర పట్టుకుని తిరుగుతున్నాడని విమర్శించారు.

# మళ్లీ భారీగా పెట్రో బాదుడు!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు భారీగా ధరలు పెంచేస్తోందని ఆరోపిస్తున్నాయి. మళ్లీ పెట్రో ధరలు పెంచిన నేపథ్యంలో ప్రధాని మోదీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'ధరలు పెంచే మనిషి' మళ్లీ బాదేశారంటూ సోమవారం ఘాటు విమర్శలు చేశారు. ''మోదీకి ఒకటే పని. అదేంటంటే ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం. ఇతర సమయాల్లో జనాల జేబులు గుల్ల చేయడం'' అని రాహుల్ ఆరోపించారు. దేశంలో ఆర్థిక తుఫాను వస్తుందని కొన్ని నెలల నుంచే తాను హెచ్చరిస్తున్నానని.. మోదీ మాత్రం ఎన్నికల హడావుడిలో, అవి ముగిసిన తర్వాత పెట్రో ధరలు పెంచడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు.

### ఈ దోపిడీతో లాభపడుతున్నదెవరు?: ఖర్గే

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న పెట్రో ధరలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల్లోపే పెట్రోల్, డీజిల్ ధరలను నాలుగోసారి పెంచారని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని చెప్పారు. 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ షేర్లు వరసగా 5.8, 4.4, 3.9 శాతం పెరిగాయని.. ప్రజల కంటే కంపెనీల లాభాలకే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు.

### పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు పట్టించుకోవడంలేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడి పెట్రోల్, డీజిల్ ధరల విషయం మాట్లాడలేదని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ మరియు పచ్చిమబెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిందని దీని అర్థం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చని మంత్రి అడ్లూరి అన్నారు. రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగాఉన్న బీఆర్‌ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, జీవన్రెడ్డిలు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడం లేదని మంత్రి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్‌ఎస్ నాయకులు నోరు మోదపడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి ధాన్యం కొనుగోలు, మక్కల కొనుగోలుపై లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న ఎఫ్ సీ ఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్ట్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలతో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపాల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా 'పద్మ' అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, మే 25: న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పురస్కారాలను అందజేశారు. తొలివిడతలో భాగంగా 66 మందికి పద్మ అవార్డులను ప్రదానం చేశారు. వీటిలో రెండు పద్మ విభూషణ్, ఆరు పద్మ భూషణ్, 58 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. మిగతా వారికి రెండో విడతలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారు. బాలీవుడ్ దివంగత నటుడు ధర్మేంద్రకు పద్మ విభూషణ్ రాగా, ఆయన తరపున భార్య హేమమాలిని అవార్డును అందుకున్నారు. ప్రముఖ వయోలిన్ విద్వాంసురాలు ఎన్.రాజమ్ పద్మవిభూషణ్‌ను అందుకున్నారు. పద్మభూషణ్ అందుకున్న వారిలో డాక్టర్ గణేష్, ఉత్తరాఖండ్ మాజీ సీఎం భగత్‌సింగ్ కోశ్యారీ, కొటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ సురేష్ కుమార్ కోటక్, ప్రొ. విజయ్‌కుమార్ మల్హోత్రా(మరణానంతరం),గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ రామసామి పళనిస్వామి, పీయూష్‌పాండే (మరణానంతరం), మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఉన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి సోమవారం ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్న వారిలో తెలంగాణ నుంచి డాక్టర్ గూడూరు వెంకట్‌రావు (వైద్యం), దీపికా రెడ్డి(కళలు), పాలకొండ విజయ్ ఆనంద్‌రెడ్డి(వైద్యం), ఢిల్లీ నుంచి ఎంపికైన యూజీసీ మాజీ చైర్మన్ మామిడాల జగదీష్ కుమార్ (సాహిత్యం, విద్య) ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్(కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి(సాహిత్యం, విద్య) ఉన్నారు. కాగా, 2026 సంవత్సరానికి గానూ 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల నుంచి పదకొండు మంది ఈ అవార్డులకు ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు, దీపికారెడ్డి, గూడూరు వెంకట్‌రావు, కృష్ణమూర్తి బాలసుబ్రమణ్యం, కుమారస్వామి తంగరాజ్, పాలకొండ విజయ్ ఆనంద్‌రెడ్డి, మామిడి రామ రెడ్డి(మరణానంతరం) ఎంపికవగా.. ఏపీ నుంచి గద్దె రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ (మరణానంతరం), మాగంటి మురళీమోహన్, వెంపటి కుటుంబశాస్త్రి పద్మశ్రీకి ఎంపికయ్యారు.

## పెట్రో ధరల భారాన్ని తగ్గించండి

(మొదటి పేజీ తరువాయి)

మాట విద నిలబడి పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలు దించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.వారంలో నాలుగు సార్లు ఫ్యూయల్ ధరలు పెంచి కేంద్రం ప్రజలపై పెను భారం మోపితే, మరోవైపు రేవంత్ రెడ్డి రాష్ట్ర పన్నులు తగ్గించకుండా ప్రజల నడ్డి విరిస్తున్నారని మండిపడ్డారు. పెరి గిన సాగు ఖర్చులు భరించలేక రైతులు సతమ తమవుతుంటే, మరో వైపు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో మలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు రైతుల పరిస్థితి తయారైందన్నారు. రవాణా రంగం తీవ్ర సంక్షోభానికి లోను కావడంతో ద్రవ్యోల్బణం పెరిగి అన్ని వర్గాల ప్రజల జీవనంపై ప్రతికూల ప్రభావం పడుతున్నదన్నారు.పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, పన్నుల భారం వల్ల ముఖ్యంగా పేద, మధ్యత రగతి కుటుంబాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పొలం దున్నాలన్నా డీజిల్ భారం..సామాన్యుడు బైక్ తీయాలన్నా పెట్రోల్ భారం?ఆటో సోదరుడి బతుకు బండి నడవాలన్నా ఇంధన భారం.. పెరిగిన ధరలు ప్రజానీకానికి పెను శాపంగా మారిం దన్నారు హరీశ్ రావు.పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు భరించలేక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉపశమన చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు.పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన ప్రతిసారీ రేవంతు ప్రభుత్వం వ్యాట్ రూపంలో ఖజానా నింపుకుంటూ సంబుర పడుతుందని, పైశాచిక ఆనందం పొందుతుం దన్నారు. పెరిగిన ధరలతో ప్రతి నెలా రూ. 162 కోట్లు, ఏడాదికి దాదాపు 2,000 కోట్ల అదనపు వ్యాట్ ఆదాయం వస్తుంటే.. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విడిచి పెట్టి ప్రచారా లకే పెద్ద పీట వేస్తున్నది విమర్శించారు. ఎన్నికల ముందు వ్యాట్ పై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, రెండున్నరేళ్లుగా కేనీసం 0.1 శాతం వ్యాట్ కూడా తగ్గించకపోవడం రాజకీ య ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు, అధికా రంలోకి వచ్చాక మరొక తీరు వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుం దన్నారు. నిజంగా ప్రజా పాలనే అయితే, వెంటనే పెట్రోల్, డీజిల్‌పై కనీసం 10? వ్యాట్ తగ్గించి, పెరిగిన ఇంధన ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు.

సంపుటి: 2 సంచిక: 6 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ మంగళవారం, మే 26, 2026

# ఆలేరు రాజకీయంలో అరుదైన అద్భుతం..



## యాదగిరిగుట్ట పట్టణం లో కరెంటు కోతల నివారణకు పట్టణ వాసులు మెమోరాండం

**యాదగిరిగుట్ట మే 25 (వార్త వేదిక సూర్య ) :**

ప్రస్తుత వేసవి తాపం, ఎండల తీవ్రత నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో అప్రకటిత విద్యుత్ కోతలు, అంతరాయాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు కరెంటు ఏ ఈ కి మెమోరాండం అందజేశారు. ఎండల తీవ్రత రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో, ఏసీలు మరియు కూలర్లు పనిచేయక ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

ఉక్కపోతకు తోడు పగలు, రాత్రి అనే తేడా లేకుండా తరచూ కరెంట్ పోతుండటంతో గృహ వినియోగదారులు, రైతులు, మరియు చిన్న వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కరెంటు ఏ ఈ సురేందర్ నాయుడు చరవాణిలో మాట్లాడుతూ సరిపడా విద్యుత్ ఉత్పత్తి ఉన్నప్పటికీ,డిమాండ్ ఒక్కసారిగా పెరగడం మరియు సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఈ అంతరాయాలు చోటు చేసుకుంటున్నట్లు ఉందని ఈ సమస్యని రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మందోజు నరేష్, కోట కర్ణాకర్ స్వామి,దాసు,సీసా శ్రీను, బొమ్మ సురేష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు...

## ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా సాయికిరణ్

**తుర్కపల్లి మే 25 వార్తా వేదిక సూర్య**



యాదాద్రి భువనగిరి జిల్లా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన ఉప్పు సాయికిరణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా అవకాశం ఇచ్చినటువంటి రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. కార్యకర్త నమ్మకాన్ని, రాష్ట్ర శాఖ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత తీర్చాలి

### సర్పంచ్ పుట్ట సాయిలు

**తుర్కపల్లి మే 25 వార్తా వేదిక సూర్య**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల దాన్యం తరలింపుకు లారీలు రావడం లేదని ,ఉన్నతాధికారులు స్పందించి లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అక్రమ మట్టి లారీలను ఒక్కరోజు కేటాయిస్తే సెంటర్లో వడ్లను తగ్గించవచ్చని ఇట్టి సమస్యను అధికారులు త్వరగా స్పందించి పరిష్కరించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండబోయిన శ్రీశైలం దాసరి కొండల్, ఉడత రాజు, చిన్న రాజు చింటూ, లకావత్తు లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు

## రక్తదానం అనేది ప్రాణదానం

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ శివ కుమార్ మే 25( వార్త వేదిక సూర్య )**



ఈరోజు దమ్మాయిగూడలో శ్రీ విజయ బ్లడ్ సెంటర్ ఈ కార్యక్రమం కొనసాగింది ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు మరియు తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి రక్తం ఎంతో అవసరం. స్వచ్ఛంద రక్తదానం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని ఇటి కార్యక్రమంలో పలుగురు నేతలు పాల్గొనారు మహేష్ ,వంశీ ,ప్రమోద్, శివ కుమార్ పాల్గొన్నారు.

### ఒకే రోజు నియోజకవర్గ ముగ్గురు టాప్ లీడర్ల పెండ్లిరోజు!

### నెట్టింట వైరల్‌గా మారుతున్న పొలిటికల్ కో-ఇన్సిడెన్స్!

**ఆలేరు నియోజవర్గం/వార్త వేధిక సూర్య /25-05-2026(జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు):-**

రాజకీయాల్లో ఎప్పుడూ విమర్శలు, ప్రతివిమర్శలతో వేడెక్కే ఆలేరు నియోజకవర్గంలో సోమవారం ఒక అత్యంత అరుదైన, ఆసక్తికరమైన రోజుగా నిలిచిపోయింది. నియోజకవర్గ భవిష్యత్తును, వర్తమానాన్ని శాసిస్తున్న ముగ్గురు ముఖ్యమైన అగ్రనేతల వివాహ వార్షికోత్సవం (పెండ్లిరోజు) ఒకే రోజు (మే 25న) కావడం ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న నేత, గతంలో అధికారం అనుభవించిన నేత, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రేసులో ఉండబోతున్న నేత.. ఇలా ముగ్గురి పెండ్లిరోజు ఒకే రోజు రావడం ఒక విశేషమైతే, ముగ్గురి భార్యల పేర్లు 'అ' లేదా 'మ' అక్షరాలతోనే ప్రారంభం కావడం మరో విశేషం.







**ఆ ముగ్గురు లీడర్లు.. వారి ప్రత్యేకతలు ఇవే**

1.బీర్ల ఐలయ్య – అనిత దంపతులు

ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపిస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్నారు.

2) గొంగిడి సునీత – మహేందర్ రెడ్డి దంపతులు

ఆలేరు మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ప్రభుత్వ విప్. గత పదేళ్లుగా నియోజకవర్గ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున కీలక పాత్ర పోషించిన సీనియర్ మహిళా నేత.

3.) తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) – మమత దంపతులు

ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా బరిలో నిలవడానికి ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తూ దూసుకుపోతున్న నేత. పొలిటికల్‌గా చూస్తే ఈ ముగ్గురు నేతలు వేర్వేరు పార్టీలకు చెందినవారైనప్పటికీ, వ్యక్తిగత జీవితంలో ఒకే రోజు పెండ్లిరోజు జరుపుకోవడం ఆలేరు ప్రజలను, రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ ముగ్గురు ప్రముఖ దంపతులకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ఆలేరు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# పది రోజులలో నియోజకవర్గంలో ఉన్న ధాన్యంను పూర్తిగా కొనుగోలు చేస్తాం





### రైతులు అధైర్య పడవద్దు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో 12 వేల మెట్రిక్ టన్నుల(3 లక్షల బ్యాగుల) కెపాసిటీ గల ప్రైవేట్ గోదామును రైతుల దాన్యం నిలువ చేయడానికి కేటాయింపు

### చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం లో రైతులకు కేటాయించిన ప్రైవేటు గోదామును పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ మే 25 వార్తా వేదిక సూర్య**

పది రోజులలో నియోజకవర్గంలో రైతుల ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెంలో దాన్యం నిల్వ చేయడానికి ఏర్పాటు చేసిన ప్రైవేట్ గోదామును ఆయన పరిశీలించారు అధికారులకు రైతుల నుండి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. రైతుల కోసం నిరంతరం ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. లక్షా యాభై వేల క్వింటా ల సామర్థ్యం గల ప్రైవేట్ గోదామును రైతుల వరి ధాన్యం నిలువ చేయడానికి తీసుకున్నామని తెలిపారు.

ధ్యానం సేకరణ పై ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల తో, ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామన్నారు.

చౌటుప్పల్ మండలంలో రెండు రెట్లు, నారాయణపూర్ మండలంలో నాలుగు రెట్లు ఎక్కువ ఈసారి ధాన్యం దిగుమతి పెరిగిందని

ధాన్యం దిగుబడి ఎక్కువ పెరగడం, హమాలీల కొరత, కొందరు మిల్లర్ల వ్యవహారం తో ధాన్యం సేకరణ ఆలస్యమైన మాట వాస్తవం ఆయన తెలిపారు.

ప్రభుత్వం తరఫున రైతులకు క్షమాపణ చెబుతున్న

రాత్రింబవళ్లు కష్టపడి రైతులకు సపోర్ట్ గా ఉండాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

రాబోయే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని మాట ఇస్తున్నానని తెలిపారు. ఎక్కువ నిలువ సామర్థ్యం ఉన్న ప్రైవేటు గోదాములను కూడా రైతుల కోసం మాట్లాడి తీసుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరింత ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు..

### జూన్ 10 వరకు తెలంగాణలోకి!

**హైదరాబాద్, మే 25 (వార్తా వేదిక సూర్య):**


ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులున్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది.

సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.

రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది.

**వడదెబ్బకు ఆదివారం ఒక్కరోజే 42మంది మృతి!**

రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల




వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు.



## బక్రీద్ ఏర్పాట్లపై బహదూర్‌పురాలో ఎమ్మెల్యే ముబీన్, జోనల్ కమిషనర్ విస్తృత పర్యటన

**రాజేంద్రనగర్ మే 25 ( వార్త వేదిక సూర్య ) :**

బహదూర్‌పురా నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డితో కలిసి సోమవారం ఉదయం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిం చారు.మీరాలం ఈద్గా, బహదూర్‌పురా నాలా,రామ్నాస్‌పురా, చందులాల్ బారదారి స్పోర్ట్స్ కాంప్లెక్స్, జహనుమా, ఫలక్‌నుమా, ఇంజన్ బౌలి ప్రాంతాల్లో పర్యటించిన వారు బక్రీద్ పండుగ ఏర్పాట్లు, కొనసాగుతున్న అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల పరిస్థితిని పరిశీలించారు.పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ముబీన్ ఆదేశించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మీరాలం ఈద్గాలో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుర్బానీ అనంతరం జంతు వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక వాహనాలు, జేసీబీలను అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. అలాగే కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్లు, బహదూర్‌పురా, ఫలక్‌నుమా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు అరుణ కుమారి, షఫీ ఉల్లా, రాజేంద్రనగర్ జోన్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈఈ శేషయ్య, డీఈలు, ఏఈలు, పారిశుధ్య, వీధి దీపాల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండీ అశోక్ తో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల భేటీ

**సికింద్రాబాద్, మే 25(వార్త వేదిక సూర్య)**



సీతాఫలమండి డివిజన్ పరిధిలో వాటర్ లైన్ పనులు, డ్రైనేజీ లైన్ పనులు మంజూరు చేసిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ డా హేమ సామల జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డా. సామల హేమ గారు మాట్లాడుతూ, డివిజన్‌లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రజలకు మంచినీటి సరఫరా సమయానికి అందేలా చూడడంతో పాటు, లో ప్రెజర్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.డివిజన్‌లో పాడైపోయిన పవర్ బోర్స్‌ను మరమ్మతు చేయాలని కోరగా, వాటి నిర్వహణ బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించినట్లు జలమండలి ఎండీ అశోక్ తెలిపారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జీహెచ్ఎంసీ అధికారులు పవర్ బోర్స్‌ను త్వరితగతిన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ పాల్గొన్నారు

సంపుటి : 2 సంచిక: 6 వార్త వేదిక సూర్య హైదరాబాద్ మంగళవారం, మే 26, 2026



## ఓఆర్ఆర్ ప్రయాణికులకు ట్రాఫిక్ అవగాహన కరపత్రాల పంపిణీ

**రాజేంద్రనగర్, మే 25 ( వార్త వేదిక సూర్య ) :**
ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై ప్రయాణించే వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఓఆర్ఆర్ పై వాహనాలను నిలిపివేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకుండా, తప్పనిసరిగా లేన్ క్రమశిక్షణ పాటించాలని సూచించారు. అలాగే ప్రధాన రహదారిపై వాహనాలను ఆపడం లేదా పార్కింగ్ చేయడం నిషేధమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం 14449 లేదా 18005999669 9 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బి. ప్రమోద్ కుమార్, ఎస్‌హెచ్‌వో, ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రం లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

### ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

**నల్లగొండ బ్యూరో, మే 25 (వార్తా వేదిక సూర్య )**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ దొడ్డి కొమరయ్య భవనం లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చినట్లు పేద,మధ్య తరగతి విద్యార్థుల చదువుల పై ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు లు విపరితంగా పెరిగిపోతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రుల పై ఫీజుల భారం పడకుండా చూడాలని, తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకుని రావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వయంగా విద్యాశాఖ మంత్రి గా ఉన్న ముఖ్యమంత్రి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు పుట్టగొడుగుల్లాగా పర్మిషన్ ఇస్తూ రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షితులను చేసి డొనేషన్ల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల భూతాన్ని తరమాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు విపరీతంగా పెంచి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ఫీజు లో నియంత్రణ చట్టం తీసుకు రాకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళన లకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి. ఆచరణ గడప దాటడం లేదని అన్నారు. అధికారంలోకి రాకముందుకు ప్రజల పక్షం అంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఏజెంట్గా తయారై స్వయంగా ముఖ్యమంత్రి ప్రైవేట్ పాఠశాలలను ప్రారంభించడానికి పోతున్నారంటే తెలంగాణ రాష్ట్రం లో విద్యా వ్యవస్థ లో ఏం మార్పులు తీసుకొస్తారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల చావులను అరికట్టాలని అన్నారు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, బట్టి చదువులకు ప్రాధాన్యం ఇవ్వకుండా. ర్యాంకుల కోసం ఆరాటపడకుండా సమాజంలో వస్తున్న మార్పులను పోటి ప్రపంచంలో ఏ విధంగా ముందుకు పోవాలని ఆలోచించే విధంగా చదువులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, సైఫ్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహణ ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ బ్యూరో, మే 25 (వార్తా వేదిక సూర్య )**
నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది బాధితులు తమ సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, సివిల్ మరియు క్రిమినల్ అంశాలకు సంబంధించిన పిర్యాదులను ఎస్పీ కి వినిపించారు.

ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విన్న ఎస్పీ , బాధితులకు చట్టపరంగా న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు వేగవంతమైన పరిష్కారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరగాలంటే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా విచారణ జరపాలని అన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లకు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సానుభూతితో వినాలని అధికారులకు సూచించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో సమగ్రంగా విచారించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# ఆర్టీసీ విలీనంలో కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలి

### - జూన్ 2లోపు సమస్యలు పరిష్కరించి విలీన ప్రకటన చేయాలి: ఎస్ కృష్ణ




**రాజేంద్రనగర్ మే 25 ( వార్త వేదిక సూర్య ) :**
ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియలో కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలు, ఉద్యోగ భద్రతకు పూర్తి రక్షణ కల్పించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపో ఎదుట సోమవారం నిర్వహించిన బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విలీనానికి సంబంధించిన ప్రతిపాదనలు కోరిన నేపథ్యంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రెండు దఫాలుగా పర్యటించి అక్కడి ఆర్టీసీ కార్మికులు, అధికారులను కలిసి సంస్థ పరిస్థితులను అధ్యయనం చేసి సమగ్ర విశ్లేషణతో కూడిన బుక్‌లెట్ రూపొందిం చినట్లు తెలిపారు. విలీనంతో కార్మికులు కోల్పోయే అవకాశమున్న హక్కులు, సంక్షేమ పథకాలను కొనసాగించేలా బుక్‌లెట్‌లో స్పష్టమైన సూచనలు పొందుపరిచామని చెప్పారు. అలాగే క్యాడర్ ఫిక్సేషన్, ప్రమోషన్లు, ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను విలీనానికి ముందుగానే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కండక్ట్ 1963 రెగ్యులేషన్స్‌ను పూర్తిగా సవరించాలని, 2025 వేతన సవరణతో పాటు అన్ని సంక్షేమ పథకాలను యథాతథంగా కొనసాగించాలని కోరారు. జూన్ 2లోపు అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విలీన ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించే ఈ విశ్లేషణాత్మక బుక్‌లెట్‌ను ప్రతి కార్మికుడు చదివి తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, మహేందర్, అమరేందర్‌తో పాటు డిపో కార్మికులు పాల్గొన్నారు.

## 99 డేస్ ప్రజా పాలన -- బాబుల్‌రెడ్డి నగర్‌లో ఘనంగా ఎస్ఎల్ఎఫ్-2 సమావేశం



### - ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ కోసం మహిళల గుర్తింపు

### - ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల బలోపేతం

**రాజేంద్రనగర్, మే 25 ( వార్త వేదిక సూర్య ) :**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాబుల్‌రెడ్డి నగర్ ఎస్ఎల్ఎఫ్-2 సమావేశం సోమవారం నిర్వహించారు . మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, సంఘాల పారదర్శక నిర్వహణ లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. సమావేశంలో భాగంగా సంఘాల ఆడిట్ రిపోర్ట్‌ను సభ్యుల ముందుంచి సమీక్షించారు. అలాగే ఎస్ఎల్ఎఫ్ బాడీలో మార్పులు, చేర్పులపై సభ్యులతో చర్చించి పలు సూచనలు స్వీకరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహణ కోసం అర్హత కలిగిన మహిళలను గుర్తించే అంశంపై కూడా సమావేశంలో చర్చించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.


అదేవిధంగా నూతన మహిళా సంఘాలను గుర్తించి ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది మహిళలను సంఘాల కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఇటువంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని సమావేశంలో సభ్యులు పేర్కొన్నారు.

# శంషాబాద్‌లో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



### - కార్తీక్ అన్న నేతృత్వంలో 150 మంది యువకులు గులాబీ గూటికి

### - బక్క శ్రీకాంత్‌కు టిఆర్ఎస్ యూత్ అధ్యక్ష బాధ్యతలు



**రాజేంద్రనగర్, మే 25 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ మరియు శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శంషాబాద్ డివిజన్‌లో భారీగా రాజకీయ చేరికలు జరిగాయి. బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా బక్క శ్రీకాంత్‌ను, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ యాదవ్‌ను నియమించినట్లు నాయకులు ప్రకటించారు. పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని నాయకత్వం సూచించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి, రాచమల్ల జయసింహ, వెంకట్ రెడ్డి, హనుమంత్, గౌస్, కొత్వాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్, శంషాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, గాజుల రాహుల్, ఉపాధ్యక్షుడు మహేష్, సెక్రటరీ వేణు, అడ్వకేట్ జయకృష్ణ గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన యువకులకు నాయకులు కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతోందని నాయకులు తెలిపారు



## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలి

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నల్లగొండ బ్యూరో, మే 25 (వార్తా వేదిక సూర్య )**
మోడీ ప్రభుత్వం పది రోజుల్లో మూడవసారి పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డివిరిచిందని, పెట్రోల్ పై లీటరుకు రూ. 2.61 లు, డీజిల్ పై రూ. 2.71 లు పెంచడం తో గత పది రోజుల్లో లీటర్ పెట్రోల్ రూ 7.38 పెట్రోల్, డీజిల్ రూ. 7.49 పైసలు పెంచడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం పెట్రోల్ పోసుకోవడానికి వెళ్తే 117 రూపాయల 19 పైసలని బంకులో అన్నారని చెప్పారు. ఇకనుండి ప్రతిరోజు గతంలో మాదిరిగా పెట్రోల్ డీజిల్ పై ధరలు పెంచే క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. ఒకవైపు ప్రధానమంత్రి మోడీ ప్రజలకు పొదుపు చేయాలని చెప్పి. ఆయన మాత్రం పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడం ఏమిటని ప్రశ్నించారు. పెంచిన ధరలను ఉపసంహరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తుందని అన్నారు. చమురు సంస్థల ఒత్తిడితో పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం లీటరుకు రూ.15 వరకు పెంచడానికి కేంద్రం సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. చమురు కొరత లేదని, ధరలు పెరగవని ఎన్నికల ముందు చెప్పిన కేంద్రం నేడు వరుసగా పెంచడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. ఒక్కసారిగా భారీగా పెంచితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని దశల వారిగా పెంచడం వంచించడమేనని పేర్కొన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల సరుకుల ధరలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్ పై వేస్తున్న పన్నులను తగ్గించాలని, ఆదే విధంగా ధరలను స్థిరంగా ఉంచి. ప్రజల మీద పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

## చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ..కలెక్టర్ కు వినతి

**నల్లగొండ బ్యూరో, మే 25 (వార్తా వేదిక సూర్య )**



చేనేత ,పవర్ లూమ్ కార్మికులకు జియో ట్యాగ్ ఆధారం గా ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇప్పించి అర్హులైన అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సోమవారం చేనేత కార్మిక సంఘం, మరియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సంఘాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా సంఘం ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిన ఫలితం గా వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని జీవో ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ జీవో ఆధారంగా చేనేత, పవర్లూమ్ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి ప్రభుత్వము నుండి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో సహకార సంఘాల సభ్యులకు, నిరుపేద చేనేత కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్ ఇచ్చేవారు. ప్రస్తుతం ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడం తో 50 సంవత్సరాలు నిండినప్పటికీ పెన్షన్ కు నోచుకోవడం లేదు. నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకుంటే గుర్తింపు కార్డులు అడుగుతున్నారు. జియో టాక్ కలిగిన పవర్లూమ్, చేనేత కార్మికులకు జియో ట్యాగ్ నెంబర్ ఉన్నప్పటికీ గుర్తింపు కార్డులు లేవు. వాటి ఆధారంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్ కు అర్హత పొందే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యను మానవతా దృక్పథంతో ఆలోచించి జియో ట్యాగ్ ఉన్న ప్రతి పవర్లూమ్, చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్ మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షులు గడ్డం దశరథ, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, కోశాధికారి గంజి రాజేష్, ఆలుగొండ మధు, వనం రాములు, శ్రీరంగం, వెలుగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 6 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ మంగళవారం, మే 26, 2026



## కామ్రేడ్ కక్కునూరు నగేష్ ప్రధమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

గట్టుప్పల.మే 25.వార్త వేదిక సూర్య:

సిఐటియు గట్టుప్పల్ మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్ పిలుపు

సిఐటియు జిల్లా నాయకులు కుక్కునూరు నగేష్ వర్ధంతి సభను జయప్రదం చేయాలని వర్ధంతి కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ చేశారు.కర్నాటి సుధాకర్ మాట్లాడుతూ

చిన్నతనం నుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై యువజన సంఘంలో అనంతరం కార్మిక సంఘంలో కీలక పాత్ర పోషించారు ముఖ్యంగా సిఐటియు నాయకుడిగా అత్యంత శ్రమ దోపిడీ గురవుతున్న కార్మికులను ఐక్యం చేసి సంఘం పెట్టి ఉద్యమాల ద్వారా అనేక హక్కుల కోసం ఉమ్మడి చండూరు మండలంలోని ఆశ అంగడి వాడి గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల కోసం హమాలి భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం చేసిన కార్మిక సంఘం నాయకుడు గత సంవత్సరం గుండెపోటుతో మరణించడం జరిగింది వారి మరణం సిఐటియు ఉద్యమానికి తీరని లోటు వారినిస్మరించుకుంటూ ఈ నెల 29 న శుక్రవారం రోజున ప్రధమ వర్ధంతిసభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కర్నాటి వెంకటేశం ఖమ్మం రాములు గంట నరసింహ కక్కునూరి రాము

పెదగాని నరసింహ ఏర్పుల సైదులు ముసుకు బుచ్చిరెడ్డి కర్నాటి యాదయ్య పసుపుల చెన్నయ్య దుబ్బాక శంకరయ్య ఎర్ర యాదయ్య ఏర్పులముత్యాలు పగడాల ఆనందు మొద్దు గాలయ్య ఖమ్మంచిన్న యాదయ్య నర్సోజి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం జన్మదిన వేడుకలు

### జన్మదిన సందర్భంగా కానుకగా ఫ్యాన్లు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు పున్న కిషోర్

గట్టుప్పల.మే 25.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసి కర్నాటి వెంకటేశం పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేకు కటింగ్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. వారి నివాసం వద్ద మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం ను కలిసి పుష్పగుచ్చలు అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం జన్మదిన సందర్భంగా కానుకగా ఐదు సీలింగ్ ఫ్యాన్లను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ పేదలకు అందించారు. భవిష్యత్ లో మరిన్ని పదవులు సాధించి మండల ప్రజలకు సేవలను అందించాలని బీఆర్ఎస్ నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య,వార్డు సభ్యులు కర్నాటి వెంకటేశం,చిలుకూరి ఆంజయ్య,పున్న ఆనంద్, నారని జగన్ పోరెడ్డి ముత్తరెడ్డి,తీరందాసు ఆనంద్,గంజి కృష్ణయ్య, దుబ్బాక మల్లేశం,బొల్లెపల్లి వెంకటేశం,ఫిషికే రాంబాబు,కర్నాటి అబ్బయ్య,పగిల్లా హనుమంత్,చేరుపల్లి నగేష్,నేలాంటి వెంకటేష్, చిలువేరు అయోధ్య,రవ్వ నవీన్,గంజి గణేష్,కుకూడల వినోద్, కమ్మం చంద్రయ్య,దోర్నాల బాలకృష్ణ, మాధగని సందీప్,మండల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## తోటపల్లి సత్యనారాయణ మృతి బాధాకరం : ఏరుకొండ రాము

దేవరకొండ మే 25 (వార్త వేదిక సూర్య):-



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన తోటపల్లి సత్యనారాయణ గారి మృతి బాధాకరమని కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులు ఏరుకొండ రాము అన్నారు. సత్యనారాయణ గారు గత కొద్ది రోజులుగా ఆరోగ్యంతో బాధపడుతూ సోమవారం హఠాత్ మరణం చెందారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి, తోటపల్లి కిరణ్,కూన భానుచందర్, సంపెంగ మురళి, శ్రీశైలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# యూకేలో ఘనంగా ఎన్ఆర్ఐ బీసీ సెల్ ఆవిర్భావ సభ




## ప్రభంజనం సృష్టించిన ఎన్నారై బీసీ లు

నల్లగొండ బ్యూరో, మే 25 (వార్తా వేదిక సూర్య )

ఎన్ఆర్ఐ బీసీ సెల్ యూకే ఆధ్వర్యం లో నిర్వహించిన ఆవిష్కరణ సభ అత్యంత ఘనంగా, విజయవంతంగా జరిగింది. యూకే లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రవాస భారతీయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం ప్రారంభం లో బీసీ ఉద్యమంలో అమరులైన సాయి ఈశ్వరాచారి తో పాటు సమాజ సేవకు విశిష్ట సేవలందించిన మహనీయులకు పుష్పాంజలి ఘటించి, వారి స్మారకార్థం ఒక నిమిషం మౌనం పాటించారు.

ఎన్ఆర్ఐ బీసీ సెల్ అధ్యక్షులు దూదిగామ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, బీసీల సామాజిక, రాజకీయ,ఆర్థిక సాధికారత కోసం ప్రవాస భారతీయులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. యూకేలోని బీసీ సమాజాన్ని మరింత సంఘటితం చేసి, యువతకు ప్రోత్సాహం అందిస్తూ, విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో అవకాశాలను విస్తరించే దిశగా ఎన్ఆర్ఐ బీసీ సెల్ పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆవిష్కరణ సభకు విశేష స్పందన రావడం బీసీ సమాజ ఐక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల సామాజిక, రాజకీయ, విద్యా సాధికారత కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బీసీలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విదేశాల్లో నివసిస్తున్న బీసీలు తమ అనుభవం, పరిజ్ఞానం మరియు వనరులను సమాజ అభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. హరి గౌడ్ నవాపేట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఎన్ఆర్ఐ బీసీ సెల్ యూకే ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయమని, ఇది ప్రవాస బీసీలకు ఒక బలమైన వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. సమాజంలో విద్య, ఉపాధి, నాయకత్వ అవకాశాల పెంపు కోసం ఈ వేదిక ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

సభలో పలువురు వక్తలు బీసీల ఐక్యత, సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించడం, విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడం, సమాజ అభివృద్ధికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో నాగరాజ్ తౌటం, వేణు కలకోట, రాజేష్ వాక, సునీల్ కొక్కొండ, మధుసూదన్ గౌడ్, అశోక్ దుసారి, రత్నాకర్ కడుదుల, హరి గౌడ్ నవాపేట్, రవి ప్రదీప్ పులుసు, సురేష్ గోపతి, ఉపేందర్ దూదిగామ, హరినాథ్, చరణ్, శ్రీకాంత్, రాకేష్ పటేల్, ప్రవీణ్ వీర, గణేష్ మల్యాల,రఘు జక్కుల, అమీర్ గార్లతో పాటు పలువురు బీసీ వాదులు, సామాజిక కార్యకర్తలు, సంఘాల ప్రతినిధులు మరియు ప్రవాస భారతీయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు మరియు ప్రవాస భారతీయులు ఎన్ఆర్ఐ బీసీ సెల్ యూకే చేపట్టనున్న కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు సభ విజయవంతానికి సహకరించిన అతిథులు, సభ్యులు, మీడియా ప్రతినిధులు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ లో సబండ వర్గాల కోసం మళ్లీ ఉద్యమించాలి




### జూన్ 20 వరకు వాడవాడలా పార్టీ జెండా పండుగలు

### తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇంచార్జ్ (టి. ఆర్. ఎస్) పడిగపాటి విక్రాంత్ రెడ్డి

### జిల్లా పరిశీలకు దేవేందర్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, మే 25 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ పునర్నిర్మాణం, సబ్బండ వర్గాల వికాసం కోసం మళ్లీ ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్చార్జ్ (టి. ఆర్. ఎస్) పడిగపాటి విక్రాంత్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు, జిల్లా పరిశీలకుడు కుందూరు దేవేందర్ రెడ్డిలు అన్నారు.

సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన జెండాను ప్రతి వాడకు, పార్టీ సిద్ధాంతాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేసేందుకు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈనెల 20 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన (టి. ఆర్. ఎస్) జెండా పండుగను చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఇన్చార్జీలను, పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి వరకు ప్రతి వార్డులో పార్టీ జెండాను ఎగరవేయనున్నట్లు వెల్లడించారు. టిఆర్ఎస్ ఆవిర్భావ సభలో పార్టీ అధ్యక్షురాలు ప్రకటించిన విధివిధానాలను, పాంచ జన్య సిద్ధాంతాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడిచిన తెలంగాణ గడ్డ నేటికీ అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సామాజిక,రాజకీయ సమస్యలపై గలమెత్తలన్నారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎక్కడికక్కడ పోరాటం చేయాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం చురుకైన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన బాధ్యతలను అప్పగించి పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జీలు బొల్లంపల్లి సందీప్, ధీరావత్ సరిత, బాలు నాయక్, నేనావత్ శివ నాయక్, నరేష్, మాధవి,ఉమామహేశ్వరి పరిశీలకులు డాక్టర్ లింగం,పాలె నిష, రామకోటి,భగత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా సాగుతున్నది ప్రజా పాలన ప్రస్థానం

### ప్రగతి ఫలాలను ప్రతి గడపకు చేర్చేవరకు ఆగదు ఈ ప్రయాణం

### దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 25 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలంలోని వైదోనివంపు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ భవనం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో ఈ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడం వల్ల పారదర్శకత మరియు వేగం పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చార అనంతరం నల్లగాసు సరిత - ఎల్లయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు,యువకులు తదితరులు పాల్గొన్నార్ణు

## రైతు పక్షపాతి మన ప్రజా ప్రభుత్వం

### సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్

### ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ.

### ఆహార గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన.

### నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మే 25 (వార్త వేదిక సూర్య):-

దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో ఆహార దాన్యాల నిల్వ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ప్రభుత్వ లక్ష్యం రైతులకు అన్ని విధాలుగా మేలు చేకూర్చడమేనని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు నాడు వరి వేస్తే ఉరి అన్న పాలకులకు భిన్నంగా, నేడు సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు రైతులు పండించిన పంటను విక్రయించిన వెంటనే, ఆలస్యం లేకుండా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని వివరించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,స్థానిక సర్పంచ్ శ్రీను,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,యువ నాయకులు ఎర్ర కృష్ణ జంబో,అధికారులు తదితరులు పాల్గొన్నారు

సంపుటి : 2 సంచిక: 6 వార్త వేదిక సూర్య
హైదరాబాద్
మంగళవారం, మే 26, 2026



# యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన తుమ్మల

సత్తుపల్లి,మే25 (వార్త వేదిక సూర్య) :





ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని యాతాలకుంట వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న టన్నెల్ (సొరంగ మార్గం ) నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు సాంకేతిక అంశాలు మరియు నాణ్యతా ప్రమాణాలపై ఇరిగేషన్ మరియు ఇంజినీరింగ్ ఉన్నతాధికారులతో కలిసి ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు, నియోజకవర్గ పరిధిలోని రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

పనుల పరిశీలన సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని,టన్నెల్ నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని అవసరమైన చోట అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగించి పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు,వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు,ఈ యాతాలకుంట టన్నెల్ నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంతాల్లో సాగునీటి సదుపాయాలు అద్భుతంగా మెరుగవుతాయని, తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, రైతుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం భారీ స్థాయిలో సాగునీటి ప్రాజెక్టులను అమలు చేస్తోందని ఆయన వివరించారు.

**నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయం**
**- ఎమ్మెల్యే జారే**

ఈ పర్యటనలో పాల్గొన్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్థానిక ప్రజల సమస్యలను, సాగునీటి అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, రహదారులు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు, గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక చర్యలను ప్రజలు సానుకూలంగా స్వాగతిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు,

**మంత్రికి సమగ్ర నివేదిక సమర్పించిన అధికారులు**

మంత్రి పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు టన్నెల్ నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని మ్యాపులు, నివేదికల ద్వారా వివరించారు,
ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలు
రాబోయే రోజుల్లో చేపట్టబోయే వివిధ దశలు
క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు మరియు వాటి పరిష్కారాలు గురించి సమీక్షించారు,
మంత్రి ఆదేశాల మేరకు పనులు త్వరగా పూర్తయ్యేలా అదనపు యంత్రాంగాన్ని, కార్మికులను రంగంలోకి దించుతున్నామని అధికారులు మంత్రికి వివరించారు.

**హర్షం వ్యక్తం చేసిన స్థానిక రైతాంగం**

మంత్రి పర్యటన సందర్భంగా స్థానిక రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు, తమ ప్రాంత సమస్యలను మంత్రికి విన్నవించుకుంటూ సాగునీటి సదుపాయాలు మెరుగైతే వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు, ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు కొత్త ఊపునిస్తాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,

ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బుడగం శ్రీనివాస్‌కు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

భద్రాచలం టౌన్, మే25 (వార్త వేధిక సూర్య) :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర సచివాలయంలో పెరిక కుల కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ,బుడగం శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేసి, పెరిక కులస్తుల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు తెలుసుకుంటూ పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు

# సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా సాగుతున్నది ప్రజా పాలన ప్రస్థానం




## ప్రగతి ఫలాలను ప్రతి గడపకు చేర్చేవరకు ఆగదు ఈ ప్రయాణం.

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 25 ( వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ మండలంలోని వైదోనివంపు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ భవనం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో ఈ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడం వల్ల పారదర్శకత మరియు వేగం పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చార అనంతరం నల్లగాసు సరిత - ఎల్లయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచేవి మాటలు కాదు ప్రజల జీవితాల్లో తెచ్చే వెలుగులు



## పాలన అంటే అధికార గదుల్లో ఆగిపోవడం కాదు ప్రతి గడపకు చేరడం.

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 25 (వేదిక వేదిక సూర్య:-

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కళ్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా లబ్ధిదారులను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ 136 మందికి కళ్యాణ లక్ష్మి మరియు షాదీముబారక్ చెక్కులు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 200 మంది గాను 80లక్షల 48 వేల 500 రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ కింద17 కోట్ల రూపాయలు మంజూరు. ఎల్ఓసి కింద 09 కోట్ల రూపాయలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప ఆధారంగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక 'ఇందిరమ్మ జీవిత భీమా' పథకాన్ని ప్రారంభించబోతున్నాము. కులమతాలకు అతీతంగా, పేద ధనిక భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల భీమా రక్షణ కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపుతో పాటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ. లక్ష కోట్లకు పెంచుతాము. సన్నబియ్యం పంపిణీ, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పజల విశ్వాసంతోఅభివృద్ధి, సంక్షేమం, సమానత్వం కలిసిన కొత్త తెలంగాణ చరిత్రను రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాస్తున్నాం. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,ప్రజా ప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు, సర్పంచులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పవర్ లిఫ్టింగ్‌లో పతకాల పంట



భద్రాచలం అర్బన్, మే25 (వార్త వేధిక సూర్య) :

హైదరాబాదులోని సనత్ నగర్ లో సబ్ జూనియర్, జూనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 4 బంగారు పతకాలు,1 రజిత పతకం, 2 కాంశ్య పతకాలు, మొత్తం మీద ఏడు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. వీరిలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెమ్ వంశీకి బంగారు పతకం,డివి శంకర్రావుకు బంగారు పతకం, మహంతి వెంకటకృష్ణాజీకి కాంశ్య పతకం, పాల్వంచకు చెందిన పి రాజేష్ కు బంగారు పతకం, దివాకర్ కు రజిత పతకం, శేషు కు కాంశ్య పతకం, మణుగూరుకు చెందిన తోలెం పార్థు టెండూల్కర్ కు బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, మరియు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించారు



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఏన్కూర్, మే 25(వార్త వేధిక సూర్య):

ఖమ్మం జిల్లాలో తీవ్ర ఎండలు వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వృద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉ ఒడడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ,కొబ్బరి నీరు నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలే ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నాయి

## పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మునిగేలా శివ

పినపాక,మే25 (వార్త వేధిక సూర్య)




తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్న నేపథ్యంలో, వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ...అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కొన్ని విద్యాసంస్థలు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్స్ కు అలవాటు పడ్డాయని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నుండి కోట్ల రూపాయల ఫండ్స్ వసూలు చేస్తున్నాయని, ఈ క్రమంలోనే ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్,ఏవై ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి సాధన పల్లి సతీష్ , జిల్లా కమిటీ సభ్యులు వాసు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు

# జేబులకు చిల్లులు...!

## -పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

## వినియోగదారులు ఆవేదన

పాల్వంచ, మే25 (వార్త వేధిక సూర్య) :



ఓవైపు మండుతున్న ఎండలు... మరోవైపు పెరుగుతున్న ధరలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి కి లోనవుతున్నారు. చమురు ధరలు పెరగడంతో పాల్వంచ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంపెనీలు మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంతో సామాన్యుడిపై అదనపు భారం పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరగడం, రూపాయి విలువ పడిపోవడం వంటి కారణాలను చూపిస్తూ వరుసగా నాలుగు సార్లు ధరలు పెంచడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

చమురు ధరలు పెంచడం వలన లీటర్ పెట్రోల్ ధర రూ.115.73 లకు చేరుకోగా, డీజిల్ ధర తీశీశీ.103.82 ల వద్ద కొనసాగుతోంది. పెంచిన కొత్త ధరలు మే 25 ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి.

పెట్రోల్ పెంచిన ధరలు

మే 15 న రూ.3 పెంచినారు, మే 19 నాడు 90-95 పైసలు, మే 23 న 90 పైసలు, మే 25 న రూ.2.60 - 2.80.

ఈ పెంపులతో మే 15 నుంచి ఇప్పటివరకు లీటరుకు మొత్తం 7.50 రూపాయలు ఈ ఒక్క నెలలోనే పెంచారు.ఈ పెరుగుదల వల్ల రవాణా రంగాలపై అధిక భారం పడుతోంది. నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, పెట్రోల్ , డీజిల్ పెంచడం వలన సామాన్యులపై అధిక భారం పడుతోందని ప్రజలు వాపోతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యవసర వస్తువుల పై ప్రభావం కూడా పడుతోందని వారు వాపోతున్నారు.కొన్ని రోజుల నుంచి ధరలు పెరుగుతుంటే కుటుంబ ఖర్చులు నిర్వహించడం కష్టమవుతోందిని ప్రజలు ఆందోళన చెందుతున్నారు

page-7-may26_Layout 1 5/26/2026 8:10 AM Page 1



# మహేశ్వరంలో మహిళ అదృశ్యం



**మహేశ్వరం మే 25 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం. మహేశ్వరం గ్రామానికి చెందిన ఎరమోని శేఖర్ (34), జేసీబీ ఆపరేటర్, తన భార్య భాగ్యమ్మ (30) కనిపించడం లేదని మే 20న రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శేఖర్ తెలిపిన వివరాల మేరకు, 14 సంవత్సరాల క్రితం తలకొండపల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మే 19న సాయంత్రం కుటుంబ సమస్యల నేపథ్యంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ సందర్భంగా భార్య మెడలో ఉన్న పుస్తెల తాడు తీసివేయడంతో, పుస్తెల తాడు తెచ్చుకుంటానంటూ భాగ్యమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని భర్త ఫిర్యాదులో పేర్కొన్నాడు. గతంలో కూడా గొడవల కారణంగా ఇంటి నుంచి వెళ్లి తిరిగి వచ్చిన సందర్భాలు ఉన్నాయని తెలిపాడు. అదృశ్యమైన మహిళ ఎత్తు సుమారు 5.6 అడుగులు, గోధుమ వర్ణం కలిగి ఉండి, నారింజ రంగు చీర, ఆకుపచ్చ జాకెట్ ధరించి ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి. రాఘవేందర్‌రావు తెలిపారు.

# సామాజిక సేవా దృక్పతరులంతా రెడ్ క్రాస్ లో చేరాలి

**- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి**



**మోత్కూరు, మే 25 ,(వార్త వేదిక సూర్య ):** సామాజిక సేవా దృక్ప తరూలంతా అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. జూన్ నెల 15 వరకు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు సిఐ వెంకటేశ్వర్లకు శాశ్వత సభ్యత్వ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భువనగిరిలోని తమ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా డాటా సెంటర్ ను ఏర్పాటు చేసి సభ్యత్వాలను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. సమాజ సేవ చేయాలనుకుంటున్న వారంతా రెడ్ క్రాస్ లో చేరి స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పేదలకు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఆపదలో ఉన్న వారికి సేవ చేసే అవకాశం రెడ్ క్రాస్ కల్పిస్తుందని పేర్కొన్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో, ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కె ప్రభాకర్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎన్ చారి, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్య గిరి. మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

**మోత్కూరు, మే 25 (వార్త వేదిక సూర్య );** బడుగు బలైన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్ర బాయి పూలే విగ్రహాలను స్థానిక సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయ పరిధిలో ఆవిష్కరణ చేయనున్నట్లు బీసీ ఉద్యోగుల సంఘం బువ్వగిరి భువనగిరి డివిజన్ కమిటీ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం నాయకులు ఉద్యోగస్తులు సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరారు.

# విఓఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**



**వలిగొండ: మే 25 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండల కేంద్రంలోని మహిళా శక్తి భవన్ ముందు 8వ రోజుకు చేరిన సమ్మెకు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య – ఏ ఐ వై ఎఫ్ సంపూర్ణ సంఘీభావ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీవోఏ లు నిరుపేద మహిళలకు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అనేక సేవలు చేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నాం అంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వి ఓ ఏ ల పై చిన్న చూపు చూస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల హామీలలో వివోఏలకు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేటికీ వారి సమస్యలు పరిష్కరించకపోగా గత 8 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న వివోఏ ల సమస్యలు తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సెర్ప్ ఉద్యోగుల గుర్తించి, కనీస వేతనం 20వేల రూపాయలు ఇస్తూ , హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని అన్నారు. సంఘాల డాటా ఎంట్రీ చేయడానికి ట్యాబ్లు అందించాలని, వివోఏ ల కాలపరిమితి 58 జీవోను సవరించాలని వీరి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు అధ్యక్షులు చెగూరి బాలమణి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, కనక బోయిన నందు, వివోఏలు మద్దెల ఇందిర, బత్తిని పద్మ, గాదె లక్ష్మి, ఎడమ లావణ్య, కళ్లెం సబిత,కొత్త మానస, చాడ అలివేలు, అన్నెపర్తి బిక్షపతి, పూడూరి నవనీత తదితరులు పాల్గొన్నారు.

# 29న జరిగే శంకరమ్మ సన్మాన సభ ను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, మే 25 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు ఈనెల 29న స్థానిక మధుర మీనాక్షి పంక్షన్ హాల్ లో సన్మాన సభను నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. సోమవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ అమరుల కుటుంబాలను గత బారాస ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, నేడు కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో అమరుల కుటుంబంలో నుంచి మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మను తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల ) ఐలమ్మ సేవలను గుర్తించి ఐలమ్మ మనవరాలు శ్వేతను రాష్ట్ర బీసీ మహిళ కమీషన్ సభ్యులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం వేణుగోపాల్ రెడ్డి, యాదయ్య,కానిస్టేబుల్ కిష్టయ్య యాదిరెడ్డి,భీమ్లా నాయక్ ల వంటి ఎంతో మంది తన ప్రాణాల త్యాగాల పునాదిని అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ గుర్తించి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి నాయకులు అమరవీరుల కుటుంబం నుంచి శంకరమ్మకు 2014 లో ఆలేరు టికెట్ ఇవ్వకుండా హుజూర్ నగర్ టికెట్ ఇచ్చి ఓడ గొట్టారని, అందులో భాగంగానే రెండోసారి అధికారం చేపట్టిన బారాస ప్రభుత్వం శంకరమ్మ కు ఇద్దరు గన్ మెన్లు ఇచ్చి ఎమ్మెల్సీ ఆశ చూపి, అవమాన పరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో కెసిఆర్ రాష్ట్రాన్ని ఆ ప్రతిష్ట పాలు చేశారని, అందుకే కొడుకు, అల్లుడు,కూతురు చెట్టుకొక్కొరు పుట్టుకొక్కరు అన్నట్లుగా తయారయ్యారని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబం నుంచి కాసోజు,శంకరమ్మ, చిట్యాల శ్వేతలకు మహిళా కమిషన్ సభ్యులు ఎన్నికైనందున వీరి ఇరువురిని ఈనెల 29న మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సన్మాన సభకు జిల్లా ఇంచార్జీ మంత్రి,రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల ఉన్న అన్ని గ్రామాలలో ఊరికి 100 మంది చొప్పున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యవసాయ మార్కెట్ ఐకెపి సెంటర్ లలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే సామేల్ తెలిపారు. ఇప్పటికే 52 లక్షల మెట్రిక్ టన్ను సేకరించమని మిగతా ఎంత ధాన్యం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ధాన్యం కొనుగోలు విషయంపై పౌర శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టర్ లకు ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించి ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చేపడుతున్నప్పటికీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ధాన్యం కొనుగోలు విషయంపై ఆయన మూడు రోజులు వికారాబాద్ జిల్లా నుంచి రైతు భరోసా యాత్రకు చేపట్టడం హాస్యపదంగా ఉందని పేర్కొన్నారు. ఈ ధాన్యం కొనుగోలుపై రాష్ట్రం



నుండి జాతీయ ఆహార భద్రత కేంద్ర ప్రభుత్వంపై ఉంటుందని రాష్ట్రం నుంచి 2,400 ట్రిక్ టన్నులు ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 1977లో దేశానికి కరువు వచ్చినప్పుడు అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి బాబు జగ్జీవన్ రావు దేశ ప్రజలకు ధాన్యాన్ని పంచి ఆదుకున్నారని ,నేడు రైతు పండించిన పంటను కేంద్రం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ,కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, కారుపోతుల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ నాయకురాలు అనిత, సర్పంచులు పైళ్ల నర్సిరెడ్డి , జిట్ట సైదులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోచం జగన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. రోడ్డు మరమ్మతులు. చేయకుంటే జూన్ 5న నిరాహార దీక్ష.... రాజన్న గూడెం,నుండి మోత్కురు వరకు 2 కి.మీ రోడ్డు అంశాన్ని ప్రస్తావిస్తూ ఈ రోడ్డును రెండు రోజులలో ఆర్.అండ్.బి అధికారులు ప్రారంభించకపోతే తాను జూన్ 5న రాజన్నగూడెం స్టేజి వద్ద నిరాహార దీక్ష చేస్తానని ఆర్ అండ్ బి అధికారులకు హెచ్చరించారు. ఈ విషయాన్ని మీడియా సమక్షంలోనే తన చరవాణి ద్వారా ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ రోడ్డు రెండు కిలోమీటర్ల వరకు అద్వానంగా ఉందని, అదేవిధంగా మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి రెండు వరుసలుగా చేయాలని తాను ఆర్ అండ్ బి డి.ఈ.అధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలియజేయగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వివరించారు.

# బస్సు షెల్టర్లు లేక ఎండలోనే బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూపులు

**మోత్కూరు, మే 25 (వార్త వేదిక సూర్య):** వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మోత్కూరులో ప్రయాణికుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. బస్సుల కోసం ఎండలోనే గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన బస్ స్టాప్‌ల వద్ద కనీస బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోత్కూరు మండల కేంద్రం పరిసర గ్రామాలకు, ఇతర పట్టణాలకు రాకపోకల ప్రధాన కేంద్రంగా ఉండటంతో నిత్యం వందలాది మంది ప్రజలు ఇక్కడి నుంచి ప్రయాణిస్తున్నారు. హైదరాబాద్, నల్లగొండ,సూర్యాపేట, జనగామ తొర్రూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు చెరువు కట్ట, పాత బస్టాండ్, పోతాయిగడ్డ అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాలల్లో బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. అయ్యితే ఈ ప్రాంతాలల్లో బస్సులు ఆగుతున్నప్పటికీ, ప్రయాణికులకు నిలబడేందుకు నీడ, కూర్చునేందుకు బెంచీలు, త్రాగునీటి వంటి ప్రాథమిక వసతులు లేకపోవడం ప్రయాణికులలో ఆవేదన కలిగిస్తోంది. ప్రత్యేకంగా ఎండ తీవ్రత పెరిగిన వేళ వృద్ధులు, మహిళలు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి రోడ్డు పక్కన నిలబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాలల్లో పరిస్థితి చెప్పలేనంతగా దారుణంగా మారింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని షెల్టర్లు వేరే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినప్పటికీ, బస్ స్టాప్‌లను అక్కడికి మార్చడం అధికారులు విఫలమయ్యారు. ఫలితంగా ప్రయాణికులు నడిరోడ్డు పైన ఎండలో నిలబడవలసిన పరిస్థితి కొనసాగుతుంది. మహిళలకు మరుగుదొడ్లు మూత్రశాలలు లేకపోవడంతో కూడా తీవ్ర



సమస్యగా మారింది. వివిధ షాపుల ముందు నిలబడవలసిన పరిస్థితి రావడంతో వ్యాపారుల నుంచి కూడా ఇబ్బందులు ఎదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టణంలో చెరువు కట్ట, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా (ప్రధాన సెంటర్లలో) బస్ షెల్టర్లు, ప్రయాణికులు అనుగుణంగా మూత్రశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అతిథి అధ్యాపకుల మహా పాదయాత్ర..

**- వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించిన గెస్ట్ లెక్చరర్స్....**

**యాదగిరిగుట్ట మే 25 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ వరకు మహా పాదయాత్ర ప్రారంభించి నిర్వహణ వెట్టి చాకిరి నిర్మూలనను, సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేసే గెస్ట్ లెక్చరర్ల ర్యాలీ విజయవంతం కొరకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నామని స్వామి వారి పాదాల వద్ద నుండి పాదయాత్ర ప్రారంభించి అమరవీరుల స్తూపం వద్ద విలేకరుల సమావేశంలో అతిథి అధ్యాపకుల సంఘం నాయకులు నర్సింగ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల విషయంలో జరుగుతున్న వెట్టి చాకిరి నిర్మూలన, సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 25, 26, 27 తేదీలలో మహా పాదయాత్ర ప్రారంభించా మని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడుతుంటే తమ జీవితాలకు, ఉపాధికి భద్రత లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని

కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో తమకు ఉద్యోగ భద్రత, రూ.50,000/- తో కూడిన గౌరవవేతనం ఇస్తామనిహామీ ఇచ్చిందని ఇప్పుడు పట్టించునే నాదుడే కరువయ్యాడని అతిథి అధ్యాపకుల బతుకు దినదినగండం లాగా మారిందని, 1940 మంది కుటుంబాలు ప్రతి సంవత్సరం నరకం చూస్తున్నాయని, రెన్యువల్ లేకుండా డెమో, త్రీమెన్ కమిటీ పేరుతో మానసికంగా హింసిస్తున్నారని కేవలం 6 నెలల వేతనం తీసుకుంటూ 12 నెలలు




వెట్టిచాకిరి చేస్తున్న అభాగ్యులం అని, ప్రభుత్వం తమ సమస్యపై దృష్టి పెట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. మా న్యాయమైన డిమాండ్లు ఆటో రెన్యువల్ విధానం వెంటనే అమలు చేయాలని కన్సాలిడేటెడ్ పద్ధతిలో నెలవారీ వేతనాలు చెల్లించాలని, సర్వీస్ వెయిటేజ్ మరియు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సెలవుల సమయంలో కూడా గౌరవ వేతనం చెల్లించాలని తమ న్యాయపరమైన డిమాండ్స్ కోరారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ అధినేతి కల్వకుంట్ల కవిత పూర్తి మద్దతుగా నిలిచారని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుజిత్ రావు ఆధ్వర్యంలో మద్దతు పలికారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ చక్రిధర్, ఆకుల నరేష్, అధ్యాపకులు శంకరయ్య, చంద్రశేఖర్, వెంకటరెడ్డి, భూచ్చిపాల్ రెడ్డి, సుధమ, సంధ్య, స్వప్న, కిషోర్, హరికృష్ణ, రాజేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు..

# మహిళా వారోత్సవాల్లో భాగంగా శంకుస్థాపనలు



**మహేశ్వరం, మే 25 వార్త వేదిక సూర్య:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా మహేశ్వరం మండలంలోని దుబ్బచర్ల, మహేశ్వరం గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి గ్రామ సంఘ భవనాలకు సోమవారం శంకుస్థాపనలు నిర్వహించారు.

మహేశ్వరం గ్రామానికి నోడల్ అధికారిగా ఎంపీడీవో శారదమ్మ, దుబ్బచర్ల గ్రామానికి నోడల్ అధికారిగా ఏపీఎం సంతోష్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఏఈపీఆర్ రాంప్రసాద్, ఈసీ ఆదిత్య, పంచాయతీ కార్యదర్శులు, సీసీలు యాదయ్య, సురేష్‌తో పాటు మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రిశంకు స్వర్గంలో పర్యాటకులు

**- కేబుల్ కార్లలో సాంకతిక లోపం**
**- గంటల పాటు గాల్లోనే 300మంది పర్యాటకులు**
**- క్షేమంగా కిందకు దించిన అధికారులు**

**శ్రీనగర్, (వార్త వేదిక సూర్య)-మే25:**

ఉత్తర కశ్మీర్‌లోని ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన గుల్మార్గ్‌లో సోమవారం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఇక్కడి ప్రముఖ ఆకర్షణ అయిన 'గోండోలా కేబుల్ కార' సర్వీస్‌లో అకస్మాత్తుగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో సుమారు 300 మంది పర్యాటకులు గాల్లోనే చిక్కుకుపోయారు. కేబుల్ కార్లు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో లోపల ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. కొన్ని గంటలపాటు ప్రయాణికులు గాల్లోనే ఉండిపోవడంతో అక్కడ ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. కేబుల్ కార్లు గాల్లోనే నిలిచిపోవడంతో పర్యాటకులు.. గట్టిగా కేకలు వేశారు. గమనించిన స్థానికులు రక్షణ బలగాలకు సమాచారం అందించారు. కేబుల్ కార్ల నిర్వహణ వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆరఎఫ్ , ఎస్డీఆరఎఫ్ దళాలతో పాటు స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనపై జమ్మకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితిని సవిక్షించిన ఆయన.. సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. పర్యాటకులందరినీ సురక్షితంగా బయటకు తీసుకురావడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. ప్రస్తుతం పోలీసులు, ఆర్మీ, సహాయక బృందాల సాయంతో పర్యాటకులను కేబుల్ కార్ల నుంచి సురక్షితంగా కిందకు దించారు. మరోవైపు కేబుల్ కార్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ఇంజనీర్లు పనులు ప్రారంభించగా.. అసలు ఈ సాంకేతిక లోపం తలెత్తడానికి గల కారణాలపై ఉన్నతాధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పద్మ పురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్

**న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-మే25:**

ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాన్ని భారత మహిళల కెప్టెటన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్వీకరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు విదుగా హర్మన్‌ప్రీత్ పద్మ శ్రీ అవార్డును అందుకున్నారు. టీమిండియా కలను సాకారం చేసి.. మహిళా క్రికెట్ వికాసానికి తోడ్పడిన ఆమెను ఈ సందర్భంగా ముర్ము అభినందించారు. పద్మశ్రీకి ఎంపికైన రోహిత్ శర్మ మాత్రం అవార్డు వేడుకలో కనిపించలేదు. నిరుడు సొంతగడ్డపై భారత జట్టుకు వన్డే ప్రపంచకప్ కట్టబెట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. 48 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ టీమిండియాను విశ్వవిజేతగా నిలిపింది. దిగ్గజ కెప్టెన్లు డయానా ఎదుల్జి, శాంత రామస్వామి, అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్ వంటి వాళ్లకు సాధ్యమవ్వని ఘనతను సొంతం చేసుకున్న కౌర్‌ను భారత ప్రభుత్వం పద్మ శ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం సంప్రదాయ దుస్తుల్లో హాజరైన హర్మన్‌ప్రీత్ ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము చేతులు విదుగా అవార్డును అందుకుంది. నవంబర్ 2న జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించిన భారత జట్టు తొలిసారి జగజ్జేతగా అవతరించింది.

యాదాద్రి భువనగిరి సంపుటి : 2 సంచిక : 6
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి మంగళవారం, మే 26, 2026

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దంపతులకు పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మోటకొండూరు బీఆర్ఎస్ శ్రేణులు



**మోటకొండూరు, మే 25(వార్త వేదిక సూర్య ):-** ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీత మరియు టెస్కాబ్ మాజీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం (పెండ్లిరోజు) సందర్భంగా మోటకొండూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన శ్రేణులు వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంగా వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ పరామర్శ పట్ల గొంగిడి దంపతులు హర్షం వ్యక్తం చేస్తూ మోటకొండూరు మండల బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మోటకొండూరు మండల యువజన అధ్యక్షులు బీసా కృష్ణంరాజు, మండల సెక్రెటరీ జనరల్ పన్నాల నవీన్ రెడ్డి, మహేంద్ర యువసేన నాయకులు కానుగు రాజు, మండల బి ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షులు,వార్డు మెంబర్ బండి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

- టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి
- తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**మోటకొండూరు , మే 25 (వార్త వేధిక సూర్య) :-** రైతు ఆరు గాలం రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతు కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు . సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం కందడి మ-ణిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే నిలిగిపోతున్నాయి.ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తుందని రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు,రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారని అన్నారు . పేరుకే ప్రజాపాలన రాష్ట్రంలో రాజ్యమేలేది అవినీతి పాలన,దళారుల పాలన రాజ్యమేలుతుందని అన్నారు . రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు . ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి , మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,కౌడే ఉపేందర్,కానుగంటి శ్రీనివాస్, వడ్డబోయిన బిక్షపతి,యాదగిరి,చంద్రయ్య, మల్లేష్,శ్రీధర్,బాలమ్మ, నర్సమ్మ,లక్ష్మి,చంద్రమ్మ, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.






# రథసారథి.. ప్రాణ రక్షణే పరమావధి

**మోత్కూరు, మే 25 ( వార్తా వేదిక సూర్య):** ఎక్కడ ఎవరికి ఏ ఆపదొచ్చినా ఫోన్ చేసిన క్షణాలలోనే కుయ్...కుయ్...... అంటూ వచ్చే వాహనం. 108 అంబులెన్స్ మనిషి ప్రాణాలు కాపాడటంలో ఆ వాహనం పాత్ర ఎంత ఉందో అంతకు రెట్టింపు పాత్ర వాహనం నడిపే పైలట్లది . కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలు అందిస్తూ మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో ఆస్పత్రులకు చేర్చడంలో వారికి వారే సాటి. నేడు జాతీయ పైలెట్ల దినోత్సవంగా వారి సేవలపై "వార్త వేదిక సూర్య "ప్రత్యేక కథనం. ఎలాంటి విపత్తులు ఎదురైనా తమ ప్రాణాలను ప్రణంగా పెట్టి, ఆపదలో ఉన్న వారి ప్రాణ రక్షణకే పరమావధిగా పైలెట్లు విధులు నిర్వహిస్తున్నారు. రోగుల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తున్న వారి సేవలను గుర్తు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒకరోజు కేటాయించింది. ప్రతి ఏటా మే 26 జాతీయ పైలెట్ల దినోత్సవంగా ప్రకటించి గౌరవించింది. వైద్య సేవలపై ప్రాథమిక శిక్షణ ఇచ్చిన అనంతరం వారిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అంబులెన్స్ లలో డ్రైవర్లు ( పైలెట్లు) నియమిస్తున్నారు. ముందుగా హైదరాబాద్ జీవీకే ఈఎంఆర్ఐ ప్రధాన కార్యాలయంలో వారం పాటు శిక్షణ ఇస్తున్నారు. సమర్థవంతమైన డ్రైవింగ్, ప్రమాదాల బారిన పడ్డవారికి ప్రథమ చికిత్స చేయడం, ఆపదలో ఉన్నవారికి అందించే అత్యవసర చికిత్సలపై అవగాహన కల్పిస్తారు. విపత్కర పరిస్థితులలో ప్రాణాలకు తెగించి బాధితులను ఆసుపత్రులకు చేరవేస్తున్న 108 అంబులెన్స్ డ్రైవర్ల ( పైలెట్ల) సేవలను గుర్తించి వారిని గౌరవించేందుకు

### ప్రజలకు ప్రతినిత్యం అండగా 108 సేవలు

**- సలీం పాషా ఉమ్మడి జిల్లా 108 మేనేజర్**



ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే విధంగా 108 సేవలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విస్తరిస్తున్నాం. ఈ 108 లో ప్రజలక ర వచ్చిన సమయ ంలో పైలెట్లు కీలక పాత్ర పోషిస్తుంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్షతగాత్రులను సమీప ఆసుపత్రిలో తరలించి వారి ప్రాణాలను కాపాడగలమనే సంతృప్తి నిస్తుంది.

### ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం.

**- 108 యాదాద్రి జిల్లా కోఆర్డినేటర్ మహేష్**



ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం.. 12 అంబులెన్స్ లు పనిచేస్తున్నాయని 108 నుంచి కాల్ రాగానే పైలెట్లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుంటారు. వివిధ ప్రమాదాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న జిల్లా ప్రజలను అనేకమంది అక్కున చేర్చుకొని సమీప ఆసుపత్రికి సురక్షితంగా తరలించి కాపాడగలుతున్నమనే సంతృప్తి కలుగుతుం

### 108 కాల్ రాగానే క్షణాలలో అక్కడికి చేరుకుంటాం

**- పైలట్ లాదినేని సోమేశ్వర్**



ప్రజలకు అత్యవసర సమయంలో 108 కాల్ చేయగానే తాము క్షణాలలో అక్కడికి చేరుకొని క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి గోల్డెన్ అవర్ లోపు చేర్చడానికి సురక్షితంగా తరలిస్తుంటాం. తాము తరలించిన బాధితులు చాలామంది కోలుకుంటారు... కొన్ని సందర్భాలలో ఆసుపత్రి తరలించే లోపే అకాల మృతి చెందితే దిగ్భ్రాంతి కి లోనవుతాం. 17 సంవత్సరాల నుంచి అంబులెన్స్ లో పైలట్ గా పనిచేస్తున్న ఎంతోమందికి సేవలందించాను.






ప్రతి సంవత్సరం మే 26 అంబులెన్స్ పైలెట్ డే ( జాతీయ పైలెట్ల దినోత్సవం) గా జరుపుకుంటారు. ఈయొక్క దినోత్సవ యొక్క ముఖ్యాంశాలు. ప్రాణ రక్షణే పరమావధి:. ఎమర్జెన్సీ సమయంలో క్షణాల వ్యవధిలో స్పందించి రోగులను ఆసుపత్రులకు చేర్చడంలో పైలట్లు కీలకపాత్ర పోషిస్తారు.. సేవలకు గుర్తింపు.. క్లిష్టమైన వాతావరణం, ట్రాఫిక్, మారుమూల ప్రాంతాలల్లోనూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న పైలెట్లను ఈరోజున ప్రత్యేకంగా సత్కరిస్తారు. తెలంగాణలో ప్రత్యేకత. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్న 108 పైలెట్ల సేవలను కొనియాడుతుంటారు. ఈ వాహనం బయలుదేరితే రహదారులపై ఉన్న వాహనాలు సైడ్ ఇవ్వాల్సిందే...... ప్రాణాపాయ స్థితిలో ప్రజలను ఉన్న 108 అంబులెన్స్ లో ఆసుపత్రులకు తరలించే క్రమంలో రహదారులపై ఈ వాహనానికి అడ్డు ఉన్న వాహనాలు పక్కకు జరగావాల్సిందే....

## ధాన్యం తరలింపులో అక్రమ వసూళ్లు..

- ఈ అక్రమాలను ఆపాలని లారీల కొరత తీర్చాలని రోడ్డెక్కిన రైతులు



**మోత్కూరు, మే 25 ,(వార్తా వేదిక సూర్య):** ధాన్యం తరలింపులో అదనపు వసూళ్లకు నిరసనగా మండలంలోని సదర్శాపురం రైతులు సోమవారం రోడ్డెక్కారు. ఐకేపీ కేంద్రంలో 15 రోజులుగా ధాన్యం నిల్వ ఉండిపోవడం, లారీలు రాకపోవడంతో రైతులు సదర్శాపురం స్టేజి వద్ద మోత్కూరు బి తిరుమలగిరి ప్రధాన రహదారిపై రహదారికి అడ్డుగా ట్రాక్టర్లు నిలిపి రాస్తారోకో చేపట్టారు. అరగంట పాటు సాగిన ఆందోళనతో రహదారికి ఇరువైపులా బస్సులు, కార్లు, ఇతర వాహనాలు నిలిచిపోయాయి. రైతుల తెలిపిన వివరాల ప్రకారం, గత 5 రోజులుగా తమ గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి కేంద్రానికి ఒక్క లారీ కూడా రాకపోవడంతో వెయ్యికి పైగా బస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే నిలిచిపోయాయని అన్నారు. ఇప్పటివరకు కేవలం 5 లారీల ధాన్యం మాత్రమే తరలించారని ఇంకా 20 నుంచి 30 లారీల ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ఉందని తెలిపారు. రోహిణి కార్తె ఎండలు మండిపోతుండగా ఎప్పుడు వర్షం కురిసి ధాన్యం తడిసిపోతుందోనన్న భయంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టాలు కప్పి ధాన్యాన్ని కాపాడుతున్నప్పటికీ పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని వాపోయారు.ధాన్యం తరలింపులో మిల్లర్లు, లారీ డ్రైవర్లు బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నారని రైతులు ఆరోపించారు. బస్తాకు రూ గతంలో 5 రూపాయలు చెల్లించమని ప్రస్తుతం రూ.10 చెల్లిస్తేనే మిల్లుల్లో ధాన్యం దించుకుంటామని, లారీ డ్రైవర్లు కూడా బస్తాకు రూ.5 చొప్పున డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. తూకంలోనూ రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 41 కిలోలు మాత్రమే తూకం వేయాల్సి ఉండగా తాలు పేరుతో 42 కిలోల వరకు తూకం వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం ఆరబెట్టడం, మట్టి తొలగించడం, మెషిన్‌తో పట్టించడం వంటి పనులకు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు.ఈ పరిస్థితులల్లో ఐకేపీ కేంద్రాలకు ధాన్యం తీసుకురావడం కంటే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవడమే మేలని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తమ గ్రామం నుండి ధాన్యాన్ని కొనుగోలు ను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు దొండ సోమయ్య, తీగల సోమిరెడ్డి, తీగల వెంకటయ్య, గొట్టే సతీష్, ఉయ్యాల గణేష్, గంగాపురం సోమనర్సయ్య, తుంగపాటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్పించాలి



**మోత్కూరు, మే 25 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ఓటరు జాబితా ప్రక్షాళనలో అనధికార (వలస వాదుల ఓటర్లను ) అప్రమతంగా ఉండటంతో పాటు అర్హులైన వారిని మాత్రమే ఓటరు జాబితాలో చేర్పించాలని భాజపా కొవ్వత్తి నియోజకవర్గ నాయకుడు మేడబోయిన యాదగిరి అన్నారు. సోమవారం మోత్కూరు పట్టణంలోని బి ఎల్ ఓ 1,2 బూత్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం తీసుకొచ్చిన సర్ స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ దేశంలో ఇప్పటికే 13 రాష్ట్రాలలో పూర్తయిందన్నారు. ఈ సమావేశానికి తన భాజపా అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి, అధ్యక్షతన వహించగా బాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, చేకూరి మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ అన్నెపు సత్యనారాయణ,తీగల శ్రీధర్ గౌడ్, వనం రేణుక,బద్దం మహేందర్ రెడ్డి,గొడుగు చంద్రమౌళి,దండబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న అవని శృంగేరి జగద్గురు శంకరాచార్య స్వామీజీ



**యాదగిరిగుట్ట మే 25 (వార్త వేదిక సూర్య ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం శ్రీశ్రీశ్రీ అవని శృంగేరి జగద్గురు శంకరాచార్య అవని శృంగేరి మఠం స్వామీజీ దర్శించుకున్నారు. స్వామీజీకి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ఈవో భవాని శంకర్ స్వాగతం పలికారు. గర్భగుడిలో స్వయంభు నారసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు స్థానాచార్యులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు నరసింహ రామ శర్మ, డీఈవో నవీన్ కుమార్, సూపరిండెంట్ రాజన్ బాబు తదితరులున్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**